నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

శనివారం 21 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 21, 2023

NALGONDA

పేజీలు PAGES : 12




హైదరాబాద్‌లో నాగార్జునసాగర్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, పక్కన ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్, ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్

# సాగర్ గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగురాలి

- ఎన్నికల్లో మెజార్టీయే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలి
- అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ వివరించాలి
- హైదరాబాద్‌లో నియోజకవర్గ ముఖ్యనేతలు, కార్యకర్తలతో మంత్రి కేటీఆర్
- హాజరైన ఎమ్మెల్యే భగత్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి తదితరులు

సమష్టిగా పనిచేసి నాగార్జున సాగర్‌లో మరోసారి గులాబీ జెండా ఎగుర వేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సూచించారు. ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్,నియోజకవర్గ ముఖ్య నేతలు, కార్యకర్తలతో కలిసి హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారికి ఎన్నికల్లో భారీ మెజారిటీ లక్ష్యంగా పనిచేయాలని, ప్రభుత్వ పథకాలను గడపగడపకూ వివరించాలని దిశానిర్దేశం చేశారు.

*– హాలియా, అక్టోబర్ 20*

6



స్వరాష్ట్రంలో మహిళా వికాసానికి పెద్దపీట లభిస్తున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో మహిళా సంక్షేమం కోసం ఎన్నో పథకాలు సమర్థవంతంగా అమలవుతున్నాయి. సర్కార్ చేయూతతో ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మహిళలు దూసుకుపోతున్నారు. రాజకీయంగా దేశంలోనే తొలిసారిగా స్థానిక సంస్థల్లో 50శాతం రిజర్వేషన్ల అమలుతో మహిళలే సగం స్థానాల్లో పాలకులుగా ఉండడం విశేషం. ఇక ఇదే సమయంలో ఆడశిశువు పుట్టుక నుంచి వృద్ధాప్యం వరకు వివిధ దశల్లో అండగా నిలిచి, ఆత్మస్థైర్యంతో ముందుకు నడిపించేలా అనేక సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయి. తాజాగా సీఎం కేసీఆర్ మరో బృహత్తర మహిళా పథకాన్ని ప్రకటించారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా సౌభాగ్యలక్ష్మి పథకాన్ని ప్రకటిస్తూ అర్హులైన ప్రతి మహిళకు నెలనెలా మూడు వేల రూపాయల జీవన భృతి కల్పించనున్నట్లు వెల్లడించారు. అధికారంలోకి రాగానే విధివిధానాలను రూపకల్పన చేసి పట్టిష్టవంతంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని బీపీఎల్ పరిధిలోని లక్షలాది మహిళలకు ప్రయోజనం చేకూరనున్నది. సీఎం కేసీఆర్ ప్రకటనపై మహిళాలోకం హర్షం వ్యక్తం చేస్తున్నది.

– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్20(నమస్తే తెలంగాణ)

# మహిళలకు వరం సౌభాగ్యలక్ష్మి

## అర్హులకు ప్రతి నెలా రూ. 3వేల జీవన భృతి

- మ్యానిఫెస్టోలో ప్రకటించిన సీఎం కేసీఆర్
- బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే అమలు
- ఉమ్మడి జిల్లాలో సుమారు 10లక్షల మందికి ప్రయోజనం
- ప్రతి నెలా రూ. 300కోట్ల వరకు సర్కారుపై భారం
- హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న మహిళాలోకం

IIIలో..



# కాంగ్రెస్‌లో బీసీలకు స్థానం లేదు

- బలం లేని ఓల్డ్ సిటీలో టికెట్లు ఇచ్చి 12 ఇచ్చినం అంటే ఎట్లా?
- ఆ పార్టీని కోమటిరెడ్డి లాంటి వాళ్లు కబ్జా చేసిండ్రు
- సీఎం కేసీఆర్ లాంటి గొప్ప వ్యక్తే నన్ను సుధాకరన్నా అని గౌరవించిండు
- మీకు ఆ జ్ఞానం లేదు.. కనీసం గౌరవమివ్వరు
- బిడ్డా కోమటి రెడ్డీ.. నల్లగొండలో నువ్వెట్ల గెలుస్తవో చూస్తా
- విలేకరుల సమావేశంలో చెరుకు సుధాకర్ గౌడ్
- కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటన..



కాంగ్రెస్ అధిష్టానం ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలు నడుచుకోవడం లేదని, బీసీలకు అన్యాయం చేస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్ గౌడ్ అన్నారు. కోమటిరెడ్డి, రేవంత్‌రెడ్డి వంటి వారి చేతుల్లోనే కాంగ్రెస్ ఉన్నదని, బీసీ నాయకులు, ఉద్యమ నాయకులకు తీవ్ర అవమానం జరుగుతున్నదని మండిపడ్డారు. నల్లగొండలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కోమటిరెడ్డి నల్లగొండలో ఎట్లా గెలుస్తాడో చూస్తానని సవాల్ చేశారు.

*– నల్లగొండ, అక్టోబర్ 20*

7లో..

# గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే

- 60 ఏండ్లలో చేయని అభివృద్ధిని తొమ్మిదిన్నరేండ్లలోనే చేశాం
- కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలను నమ్మొద్దు
- బీఆర్ఎస్ మిర్యాలగూడ అభ్యర్థి, ఎమ్మెల్యే భాస్కర్‌రావు
- అడవిదేవులపల్లి మండలంలోని తండాల్లో ఎన్నికల ప్రచారం

2లో..



అడవిదేవులపల్లి : బంగారుగడ్డ తండాలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుకు హారతి ఇచ్చి ఆశీర్వదిస్తున్న మహిళ


నమస్తే తెలంగాణ 96725 33434
దినపత్రిక కావాలా..
నంబర్‌కి కాల్ చెయ్యండి
8 AM TO 8 PM